నవభూమి
హైదరాబాద్
20 సెప్టెంబర్,2024 శుక్రవారం పేజీలు:10
www.epaper.navabhoomi.in




# రెడ్డి కార్పొరేషన్‌కు
# చట్టబద్ధత కల్పించాలి

- ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు చేయాలి
- రెడ్డి సంఘం రాష్ట్ర నాయకుల వినతిపత్రం

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 19:** రెడ్డి కార్పొరేషన్ కు చట్టబద్ధత కల్పించి, విధి విధానాలు రూపొందించి పాలకవర్గాన్ని నియమించాలని రెడ్డి సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నేత కుందూరు జానారెడ్డిలను రెడ్డి సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులు గురువారం కలిసి సమస్యలను వివరించారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి "రెడ్డి సంఘం తెలంగాణ" రాష్ట్ర నాయకులు వినతిపత్రం అందజేశారు. అనేక సంవత్సరాల నిరుపేద రెడ్ల పోరాటాలను పరిగణలోకి తీసుకుని సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. నిరుపేద రెడ్డి విద్యార్థులకు అగ్రకులం పేరుతో ఉపాధి అవకాశాలలో ఎలాంటి ప్రభుత్వ సహాయం లేకపోవడం వలన వాటి ఫలాలు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలలో నిరుపేద రెడ్ల కోసం జరిపిన సభలు, సమావేశాలు, ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తులు, ధర్నాలు, రాస్తారోకోలు, అసెంబ్లీ ముట్టడి లాంటి నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం వంద రోజులలో "రెడ్డి కార్పొరేషన్" ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించినప్పటికీ నేటి వరకు విధి, విధానాలు వెల్లడించలేదని, పాలకవర్గాన్ని నియమించలేదని ఆందోళన వ్యక్తం చేశారు.

నిరుపేద రెడ్డి విద్యార్థులు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి



ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ప్రక్రియను విద్య, ఉద్యోగ అవకాశాలలో పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ కమీషన్"ను జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం తెలంగాణ గౌరవ అధ్యక్షుడు నవల్గ సత్యనారాయణ రెడ్డి, సలహాదారులు నూకల నరేష్ రెడ్డి, బొక్క భూపాల్ రెడ్డి, పెండ్యాల కేశవ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి, కన్వీనర్ బద్దూర్ వెంకటేశ్వర రెడ్డి, జనరల్ సెక్రెటరీ నల్ల సంజీవ రెడ్డి, ఉపాధ్యక్షులు చందుపట్ల నరసింహా రెడ్డి, ఎదునూరి శ్రీపతి రెడ్డి, శేరి అంతిరెడ్డి, కోశాధికారి వంటేరు గోపాల్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి, రామిడి రామిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎన్నెపల్లి లింగారెడ్డి, కార్యదర్శులు కైలా దేవేందర్ రెడ్డి, పసుల శేఖర్ రెడ్డి, సంగారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మడప కిరణ్ కుమార్ రెడ్డి, పొన్నతోట అజయ్ కుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల జారీపై ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 19:** కొత్త రేషన్ కార్డుల జారీపై తెలంగాణ ప్రభుత్వం కీలకనిర్ణయం తీసుకుంది. రేషన్ కార్డు జారీకి పటిష్టమైన కార్యచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కొత్త రేషన్ కార్డుల కోసం అక్టోబర్ 2నుంచి దరఖాస్తులు స్వీకరించాలని అధికారులకు సూచించారు. రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధి విధా నాలపై గురువారం ( సెప్టెంబర్ 19న ) సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో సెక్రటేరియట్ లో సమీక్ష నిర్వహించారు. సమీక్షలో పాల్గొన్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహా..రేషన్ కార్డుల జారీపై అధికారులకు పలు సూచనలు చేశారు. అర్హులందరికి డిజిటల్ రేషన్ కార్డులు ఇచ్చే దానిపై కసరత్తు చేశారు. ఈ అంశంపై త్వరలో మరోసారి సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో సీఎస్ శాంతికుమారి, సీఎం ప్రిన్సిపాల్ సెక్రటరీ శేషాద్రి, సీఎం కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, సంగీత సత్యనారాయణ, మాణిక్ రాజ్, రాష్ట్ర ఆర్థిక శాఖ స్పెషల్ సీఎస్ రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం రఘునందన్ రావు, పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చౌహాన్ పాల్గొన్నారు.



# కాళేశ్వరం కమిషన్ విచారణ
# రేపటి నుంచి ప్రారంభం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 19:** కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణ రేపటి(శుక్రవారం) నుంచి మళ్లీ ప్రారంభం కానుంది. రేపు కమిషన్ ముందుకు ఎడుగురు సీఈ స్థాయి ఇంజనీర్లు రానున్నారు. కమిషన్ బహిరంగ విచారణకు రీసెర్చ్ ఇంజనీర్లు, అడ్మినిస్ట్రేటివ్ అధికారులు రానున్నారు. గత నెలలో కమిషన్.. 15 మందికిపైగా విచారణ చేసింది. రేపటి నుంచి 25 మందికి పైగా కమిషనర్ జస్టిస్ పీనాకి చంద్ర ఘోష్ విచారణ చేయనున్నట్లు తెలుస్తోంది. ఎన్‌డీఎస్‌ఏ, పూణే రిపోర్ట్ కోసం లేఖలు రాసిన కమిషన్, కమిషన్‌కు కావాల్సిన సమాచారం ఇస్తానని ఆయా టీమ్స్ చెప్పాయి. కమిషన్ అడిగిన లాయర్‌ను ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది. అఫిడవిట్ దాఖలు చేసిన ప్రతీ ఒక్కరినీ కమిషన్ బహిరంగ విచారణ చేయనుంది. ఇక.. ఇప్పటికే కమిషన్ విచారణ కార్యాలయానికి కమిషనర్ జస్టిస్



పీనాకి చంద్ర ఘోష్ చేరుకున్నారు. ఘోష్‌తో ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ భేటీ అయ్యారు.రేపటి నుంచి ఎవరిని విచారణ చేయాలి అనే అంశం, విజిలెన్స్, ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టులపై చర్చించారు. ఇప్పటికే మొదలైన ఓపెన్ కోర్టు విచారణ. గత 20 నుంచి ఐదు రోజుల పాటు ఇరిగేషన్ అండ్ సీఈఓ అధికారులను జస్టిస్ గోష్ విచారించారు.

# దానం నాగేందర్‌పై మహిళా
# కమిషన్‌కు ఫిర్యాదు

- నీచ భాష అంటూ కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 19:** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై బీజేపీ మహిళా మోర్చా నేతలు రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్‌కు ఫిర్యాదు చేశారు. బాలీవుడ్ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్‌పై దానం నాగేందర్ అనుచిత వ్యాఖ్యలు చేశారని మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ శారదను కలిసి తెలిపారు. దానంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

మరోవైపు, దానం వ్యాఖ్యలపై బీజేపీ నేతలతోపాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా మండిపడ్డారు. మహిళలను కించపరిచే విధంగా రాజకీయాలు ఉండకూడదు. బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ పట్ల దానం నాగేందర్ ఉపయోగించిన నీచమైన భాష ఆమోదయోగ్యం కాదన్నారు కేటీఆర్. కంగనా రనౌత్ అభిప్రాయాలను, ఆమె పార్టీ ఐడియాలజీని తాను ఏకీభవించను.. కానీ ఇలా ఆమెపై దిగజారుడు మాటలు మాట్లాడటం సరికాదన్నారు.

ఢిల్లీలో, తెలంగాణలోని కాంగ్రెస్ నేతలు కూడా దానం నాగేందర్ వ్యాఖ్యల పట్ల మౌనం వహించడం ఆశ్చర్యంగా ఉంది. దానం వ్యాఖ్యలను వారు ఆమోదిస్తున్నారా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. కాగా, అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ.. సోనియా గాంధీ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినప్పుడు.. తెలంగాణలోని మీ సొంత పార్టీ సభ్యులు, రేవంత్ రెడ్డి స్పందించకముందే.. కేసీఆర్ స్పందించారు. సోనియా గాంధీని అవమానించేలా హిమంత బిస్వా శర్మ చేసిన వ్యాఖ్యలను రేవంత్ రెడ్డి కంటే ముందే కేసీఆర్ ఖండించిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. రాజకీయాలను పక్కనపెడితే నీతి, మర్యాదకు కట్టుబడి ఉంటామన్నారు కేటీఆర్. క్రూరమైన నేరం.. క్రూరమైన నేరమే. అది రేప్ కావొచ్చు. మర్డర్ కావొచ్చు.. మహిళలను కించపరిచేలా మాట్లాడటం కూడా నేరమే. మీ పార్టీలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పాలని, పార్టీ కేడర్‌కు విలువలు నేర్పాలని సూచిస్తున్నాను. స్త్రీలను గౌరవించడం అనేది మర్యాదకు సంబంధించిన అంశం అని కేటీఆర్ పేర్కొన్నారు.

## దేశానికే ఆదర్శంగా స్కిల్ యూనివర్సిటీ
సీఎం రేవంత్‌రెడ్డి

## సీఎం రేవంత్ రెడ్డికి వరద బాధితుల సహాయార్థం నెల జీతాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అందజేత



కుత్బుల్లాపూర్ ,సెప్టెంబర్ 19:(నవభూమి ప్రతినిధి) తెలంగాణ సచివాలయంలో వరద బాధితుల సహాయార్థం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తన నెల జీతాన్ని సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్కతో కలిసి అందజేశారు

## మున్సిపల్ కార్మికులకు ఓ రోజు సేవలు ఇవ్వాలి

### తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్క్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఏసురత్నం




కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 19 (నవభూమి ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యూ సి, ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. యేసు రత్నం హాజరై మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు అన్ని రంగాలకు చెందిన కార్మికులు సుమారుగా 15 రోజుల నుండి మండపాల వద్ద శుభ్రం చేయడంతో పాటు ప్రతి చెరువు వద్ద రాత్రింబవళ్లు పని చేస్తూ పోలీస్ డిపార్ట్మెంట్ మాదిరిగా మున్సిపల్ కార్మికులకు అదనంగా వేతనంతో కూడిన ఒకరోజు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు వర్షాకాలంలో వాతావరణం మార్పుల వల్ల విష జ్వరాలు విజృంభిస్తున్న సందర్భంగా మున్సిపల్ అన్ని రంగాల కార్మికులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ రాష్ట్ర నాయకులు డి రాములు, వి. హరినాథ్, కేశవులు, కత్తుల దుర్గయ్య, కమల, ఉమారాణి హనుమకొండ జిల్లా మున్సిపల్ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఈవీకే ట్రస్ట్ స్టీల్ ప్లేట్ల వితరణ

కొత్తగూడెం సెప్టెంబర్ 19 నవభూమి జిల్లా బ్యూరో: కొత్తగూడెం పట్టణంలోని కూలీలైన్ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిమిత్తం ఈవీకే ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం స్టీల్ ప్లేట్ల వితరణ చేయడం జరిగింది. దివంగత ఈస్సంపల్లి విజయ్ కుమార్ జయంతి సందర్భంగా వారి కుమారులు చంద్రశేఖర్, వంశీకృష్ణ పాఠశాల విద్యార్థులకు 4500 రూపాయల విలువగల స్టీల్ ప్లేట్లు వితరణ చేశారు.

## సీనియర్ జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు వచ్చే విధంగా కృషి చేస్తా

- ఎన్ బాలరాజు స్పష్టం
- మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

మల్కాజిగిరి- నవభూమి ప్రతినిధి : ఏళ్ల తరబడి జర్నలిస్టులు గా పని చేస్తూ ప్రభుత్వం నుంచి ఎలాంటి సౌకర్యాలు, సదుపాయాలు అందుకోలేని సీనియర్ జర్నలిస్టులు అందరికీ ఇళ్ల పట్టాల తో పాటు అన్ని సౌకర్యాలు వచ్చే విధంగా చిత్తశుద్ధితో కృషి చేస్తానని నల్ల తీగల బాలరాజు పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యుజె, ఐజేయు) రాష్ట్ర ప్రధాన కమిటీకి అనుబంధం కమిటీలను నియమించారు. మల్కాజిగిరి నియోజకవర్గం కు చెందిన ఎన్.బాలరాజు (విశాలాంధ్ర ) రాష్ట్ర మఫుల్ వెల్ఫేర్ కమిటీ సభ్యులుగా నియమితులైన సందర్భంగా గురువారం మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ (518/23) ఆధ్వర్యంలో నల్ల తీగల బాలరాజు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర మఫుల్ వెల్ఫేర్ కమిటీ సభ్యులుగా నియమించినందుకు యూనియన్ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉన్న నమ్మకాన్ని అమలు చేయకుండా జర్నలిస్టుల వెల్ఫేర్ కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన



తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గోన సన్నెల్ రెడ్డి, మోహన్ రావు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వై.విశాల్ యాదవ్, కోశాధికారి రెహమాన్, గౌరవ అధ్యక్షులు రవి కుమార్ యాదవ్ ,లవకుమార్, శివ కుమార్, సంగమేశ్వర్, రాజేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్, పవన్, మహేందర్ యాదవ్, సుబ్బారావు, కుమ్మరి రాజు, సత్యం, నాగరాజు, ప్రభాకర్, శివ యాదవ్, సంతోష్, జాన్, మహేందర్, దుర్గాప్రసాద్, జ్యోతి కుమార్ పాల్గొన్నారు.

## 53 శాతం ఇండ్లకు మంచినీరు ఇవ్వలేదు

- మిషన్ భగీరథలో భారీ అవినీతి
- వాస్తవాలు ప్రజలకు తెలియజేసి ప్రతి ఇంటికి మంచినీరు ఇస్తాం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 19, నవభూమి ప్రతినిధి- గత ప్రభుత్వం ఎంతో గొప్పగా ప్రచారం చేసుకున్న మిషన్ భగీరథలో భారీ అవినీతి, అక్రమాలు జరిగాయని, 46 వేల కోట్ల రూపాయల ఈ ప్రాజెక్టులో 15 వేల నుండి 20 వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మిషన్ భగీరథపై సర్వే నిర్వహించగా 53 శాతం ఇండ్లకు మంచినీరు అందడం లేదని భయంకరమైన విషయాలు వెలుగు చూసాయని వెల్లడించారు. గురువారం నాడు వరంగల్ జిల్లా నర్సంపేటలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ తో కలిసి ప్రభుత్వ మెడికల్ కాలేజీని




ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ప్రజలకోసం చేసినట్టుగా లేదని, వారి జేబులు నింపుకోవడానికి చేసినట్టుగా ఉందని విమర్శించారు.

వాస్తవాలను ప్రజలకు తెలియజేసి ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తామని ప్రకటించారు. గత పదేండ్లలో ఎన్నడూ లేని విధంగా వ్యవసాయానికి బడ్జెట్ లో రూ.72 వేల కోట్లు కేటాయించిన ఘనత ఈ ప్రభుత్వానిది. 27 రోజుల్లో 23 లక్షల మందికి రూ. 18 వేల కోట్ల రైతు రుణాలను రద్దు చేశామని సాంకేతిక కారణాలతో కొంతమంది రైతులకు రుణమాఫీ ప్రయోజనం అందలేదని వీలైనంత త్వరలో వాటిని పరిష్కరించి ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి రైతున్నకు రుణమాఫీ చేస్తామని, అన్న మాట ప్రకారం 31 వేల కోట్ల రూపాయలకి ఇంకా కావాలంటే రెండు మూడు వందల కోట్లు ఎక్కువైనా పర్వాలేదు అర్హులైన ప్రతి రైతన్నకి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో రెండు లక్షల రూపాయలు వరకు రుణమాఫీ చేసి తీరుతుంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ హెల్త్ కార్డులు, రేషన్ కార్డులు వేరు వేరుగా అందించబోతున్నామని ప్రకటించారు. మరి కొద్ది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేయబోతున్నామని ప్రకటించారు. ఈ ప్రభుత్వం విద్యా వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడించారు.

ప్రాజెక్టుల పేరుతో మిషన్ భగీరథ పేరుతో వేల కోట్ల రూపాయలను కాజేసిన గత ప్రభుత్వ పెద్దలు తమ తప్పులు కప్పి పుచ్చుకోవడానికి ప్రతి దానిని రాద్ధాంతం చేయడం అలవాటు చేసుకున్నారని దుయ్యబట్టారు. వారి పాలనలో అవినీతి అక్రమాలు జరిగినట్లుగానే ఇప్పుడు కూడా జరుగుతున్నాయనే భ్రమలో బీఆర్ఎస్ నాయకులు జీవిస్తున్నారని ఎద్దేవా విమర్శించారు.

## అభ్యంతరాలు ఉంటే 21 లోపు తెలుపండి

- ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి

పాల్వంచ సెప్టెంబర్ 19 నవభూమి ప్రతినిధి: గ్రామ పంచాయతీల కు సంబంధించి వార్డ్ వారీగా ఓటర్ జాబితా ప్రచురించడం జరిగిందని, ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 21వ తేదీ లోపు తెలుపాలని స్థానిక ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గల సమావేశ మందిరం లో మండలం లోని వివిధ రాజకీయ పార్టీల, మండల అధ్యక్షులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఒక కుటుంబానికి సంబంధించిన సభ్యులందరూ ఒకే వార్డులో ఉండేలా తయారు చేయడం జరిగిందని వివరించారు.

**పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ తో సమావేశం**

స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో గల సమావేశ మందిరం లో గురువారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్స్ తో ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి పోస్ట్ ఆఫీస్ ద్వారా ఇన్సూరెన్స్ కల్పించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నారాయణ, ఏపీవో పోరండ్ల రంగా, పోస్టల్ ఇన్స్పెక్టర్ ఎం వీరన్న, సబ్ పోస్ట్ మాస్టర్ నాగమనీషా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ డిపార్ట్మెంట్ శాఖకు కన్వీనర్‌గా నియమితులైన బివై సుదేష్ కుమార్



**ఖైరతాబాద్ సెప్టెంబర్ 19 (నవభూమి ప్రతినిధి)-** తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీనాగరిగారిప్రీతం చైర్మన్, ఎస్సీ శాఖ కు బీవై సుదేష్ కుమార్ మీరు తక్షణమే అమలులోకి వచ్చేలా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కోరారు ఎస్సీ కన్వీనర్,గా, నియమితులవుతున్నారని తెలియజేసేందుకు నేనుఎంతో సంతోషిస్తున్నాను. మా ప్రియతమనాయకులు శ్రీ మల్లికార్జున?ర్గే, గౌరవనీయులైన ఏ ఐ సి సి. రాహుల్ గాంధీ జీ, ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాజేష్ లిలోథియా జీ ఆశయాలను నెరవేర్చేందుకు మీరు కాంగ్రెస్ పార్టీ సంస్థను సమర్థవంతంగాబలోపేతం చేసేందుకు కృషి చేస్తారని నేను ఆశిస్తున్నాను మరియు విశ్వసిస్తున్నాను. ఏ ఐ సి సి ఎస్సీ విభాగం చైర్మన్, గౌరవనీయులైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, , మరియు అన్ని జిల్లా నాయకుల సమన్వయంతో. శుభాకాంక్షలతో మీ ప్రయత్నాలలో మీరందరూ విజయం సాధించాలని కోరుకుంటున్నాను. మీ. సీనియర్ కాంగ్రెస్ వాది నాగరి గారి ప్రీతం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ సంతోషం వ్యక్తం చేశారు.

## మిలాద్ నబి వేడుకల్లో కాంగ్రెస్ నాయకుడు, సొంటి పున్నారెడ్డి

**నవభూమి/కుత్బుల్లాపూర్,** మిలాద్ నాబ్ నబి వేడుకలలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పోతున్నా రెడ్డి తదితరులు

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ రామ్ చంద్రారావు



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని నేరేడుమెట్ లో మాజీ ఎమ్మెల్సీ రామ్ చంద్ర రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ డిఎన్ వెంకటేష్ ,డివిజన్ కార్పొరేటర్ వి శ్రవణ్, విఠోభ, మంగేష్, అంజయ్య యాదవ్ పాల్గొన్నారు

## లక్ష్మణ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కామేపల్లి,నవభూమి, సెప్టెంబర్ 19 :** కామేపల్లి మండలం బాసిత్ నగర్ గ్రామ పంచాయతీకి చెందిన పంచాయతీ కార్మికుడు లక్ష్మణ్ అనారోగ్యంతో మృతిచెందగా కామేపల్లి మండల కామేపల్లి మండల పంచాయతీ వర్కర్లందరూ లక్ష్మణ్ కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్లు అధ్యక్షులు ఏం. మల్లికార్జునరావు, ఉపాధ్యక్షులు శీలపాక శేషయ్య. టీ.అనంత రాములు, రామకృష్ణ,వీరన్న, రాంజీ మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జమిలి ఎన్నికలు రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి విఘాతం

- సిపిఐ జాతీయ సమితి సభ్యులు :యూసిఫ్
- హైడ్రాను పూర్తిగా విస్తరించాలి
- 2009 సంవత్సరంలో అధికారులోకి రాక ముందు ఆస్తి ఎంత, అధికారులోకీ ఎంత సంపాదించారో చెప్పితే సిపిఐ స్వాగతిస్తున్నాం
- రెండు ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వం భూములుచెరువులు కబ్జా అయ్యాయి
- కబ్జాదారుల మోసపోయిన పేద ప్రజలకు వారి నుంచి నష్ట పరిహారం ఇప్పించాలి: సిపిఐ డిమాండ్,
- ప్రభుత్వ భూములో ఇళ్లకు కరెంటు మీటర్లు ఇచ్చిన విద్యుత్ అధికారులను సస్పెండ్ చేయాలి




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 19: ( నవభూమి ప్రతినిధి)** జమిలి ఎన్నికలు,హైడ్రా పని తీరు పై,నియోజకవర్గంలో అధికార ప్రతిపక్ష సభ్యుల మాటల యుద్ధం పై నేడు షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చెయ్యడం జరిగింది.ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామీ,నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మోడీ ఒకే దేశం ఒకే ఎన్నికలు అనే ఒక ప్రజా ఆకర్షణ గల నినాదం ఉపయోగించి ప్రజలను అసలు అంశాల నుండి దృష్టి మరల్చి రాష్ట్రాలకు గల స్వయం ప్రతిపత్తిని తీసివేయ్యడానికి, ఎన్నికలు జరగాల్సిన రాష్ట్రాలకు ఎన్నికలు జరపకుండా ఆయా రాష్ట్రాలను తమకు ఇష్టమైన వారిని గవర్నర్ గా నియమించుకొని,సీబీఐ,ఈడీ లాంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్ష పార్టీల నాయకులను ఇబ్బందికి గురిచేసి ఈ దేశాన్ని నియంతృత్వంలోకి మార్చే ప్రమాదం ఉందని , మేధావులు, యువకులు, ప్రజలందరూ వీటిని వ్యతిరేకించాలని కోరారు. చంద్రబాబు, నితీష్ కుమార్లు ఎక్కడ గద్దె దింపుతారోననే భయంతో జమిలి ఎన్నికల ప్రతిపాదన తీసుకువచ్చారని విమర్శించారు. గతంలో ఒకే దేశం ఒకే పన్ను పేరుతో రాష్ట్రాల నుండి పన్ను వసూళ్లు అధికారం లాకొన్ని ఇవ్వాళ రాష్ట్రాలకు రావలసిన పన్నులను అడ్డుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. ఈ నినాదాలు కేవలం వారి అధికారం నిలుపుకోవడం కోసం,తమ పెట్టుబడిదారులకు ఉపయోగమే కానీ ప్రజలకు మాత్రం ఉపయోగం లేదని అన్నారు.హైడ్రా పని తీరు చెరువులు, కుంటలు, పార్కులు, ప్రభుత్వ భూములు కాపాడటానికి ఏర్పడిన హైడ్రా ప్రారంభంలో బాగా పనిచేసిందని, ప్రజల నుండి కూడా మద్దతు పొందిందని, దానికి సీపీఐ పార్టీ కూడా మద్దతు తెల్పిందన్నారు,కానీ మన నియోజకవర్గంలో మాత్రం కేవలం కొన్ని ప్రాంతాలో మాత్రమే కూల్చివేసి, పేద ప్రజలు ఇబ్బంది పడుతున్న ప్రాంతంలో ఉన్న చెరువుల కబ్జాను మాత్రం పట్టించుకోలేదని అన్నారు.కేవలం చెరువులు మాత్రమే అనడం వల్ల ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని,ఆ కబ్జాలను గతంలో రాష్ట్ర ప్రదాన కార్యదర్శి నుండి వచ్చిన ఆదేశాలు కూడా అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. కబ్జాదారుల నుండి మోసపోయిన వారికి కబ్జాదారుల నుండి నష్టాన్ని వసూలు చేసి వాటికి కారణమైన కబ్జాలు అవుతున్నపటికి అలసత్వం వహించినరెవెన్యూఅధికారులను,అక్రమంగా ఎలక్ట్రిక్ మీటర్లు ఇచ్చిన ఎలక్ట్రిక్ అధికారులను,ఇతర సదుపాయాలు కల్పించిన ప్రభుత్వ అధికారులను తక్షణమే సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.వీటి వెనుకాల ఉన్న రాజకీయ నాయకులను కూడా అరెస్టు చెయ్యాలని అన్నారు.నియోజకవర్గంలో అధికార,ప్రతిపక్ష నాయకుల మాటల యుద్ధం గత మూడు రోజులుగా నియోజకవర్గంలో అధికార,ప్రతిపక్ష పార్టీల నేతలు ఒకరిపై మరొకరు విమర్శించుకుంటు,రాజకీయాలు కలుషితం చేస్తున్నారని,2009 కి పూర్వం అధికారంలోకి వచ్చినప్పుడు వారికి ఉన్న ఆస్థి ఎంత,ఇప్పుడు వారి ఆస్థి ఎంత అది ఎలా సంపాదించారు అని చెపితే ప్రజలు కూడా స్వాగతిస్తారని,సీపీఐ కూడా స్వాగతిస్తామని,అలాగే రెండు ప్రభుత్వాల హయాంలో జరిగిన భూకబ్జాలు, అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూమి, చెరువులు, కుంటలు,పార్కులు ఎన్ని లెక్కలు తీసి వాటిలో ఎవరికి లాభం చేకూరిందో చెపితే బాగుంటుందన్నారు. ఇరు పక్షాలు మీరు తప్పు చేశారంటే మీరు చేశారని అనడం వల్ల ప్రజల సమస్యలు పక్కదారిన పడుతున్నాయని,కావున అందరం కలిసి నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేద్దామని అన్నారు. మన నియోజకవర్గనికి మంజూరు అయ్యిన గురుకుల కళాశాల,మెడికల్ కళాశాల ఇతర ప్రాంతాల్లో నడుస్తున్నాయని వాటి కోసం స్పందించి ఇక్కడికి రప్పించేలా,బస్తి దవాఖానలో మందులు లేక,పరిశుభ్రమైన మంచి నీరు రాక,రోడ్లు గుంతలు పడటం వల్ల,ఇతరత్రా అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని కావున వాటి కోసం తక్షణమే స్పంధించి సమస్యలను పరిష్కరించడానికి పని చెయ్యాలని కోరారు.

## హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ బోర్డు

## 'స్వేర్ పోర్ట్ షిప్‌యార్డ్ ప్రైవేట్ లిమిటెడ్' విలీనానికి ఆమోదం

**హైదరాబాద్, 19 సెప్టెంబర్ (నవభూమి):** ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ మరియు కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) కాంట్రాక్టు సేవలలో అగ్రగామిగా ఉన్న హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, 'స్వేర్ పోర్ట్ షిప్‌యార్డ్ ప్రైవేట్ లిమిటెడ్'ని కంపెనీతో విలీనం చేయడానికి దాని బోర్డు "ఇన్-ప్రిన్సిపల్ ఆమోదం" ఇచ్చినట్లు ప్రకటించింది, అనగా హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, రెండు వ్యాపారాల బలాలు మరియు సమ్మేళనాలను మిళితం చేయడం మరియు వాటాదారులందరి మంచి ప్రయోజనాల కోసం, వాటాదారులు, రుణదాతలు, స్టాక్ ఎక్స్ఛేంజ్, ఎన్సీఎల్ టీ, సెబి మరియు అన్ని ఇతర చట్టబద్ధమైన/ వర్తించే అధికారుల ఆమోదానికి లోబడి ఉంటుంది. కర్ణాటక రాష్ట్రంలోని ఎన్ హెచ్ 218 బీజాపూర్ హుబ్లీ విభాగంలో 4.40 నుండి 56.00 వరకు. అవార్డు పొందిన ప్రాజెక్ట్ విలువ రూ.2.59 కోట్లు. బి.జీ నుండి అందుకున్న మెస్సర్స్ హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్‌కు వర్క్ ఆర్డర్ లభించిందని కంపెనీ ఇంతకు ముందు నివేదించింది. షిర్కే కాన్స్. టెక్. ప్రై.లి. లిమిటెడ్. అవార్డు పొందిన ప్రాజెక్ట్ విలువ రూ. 30 కోట్లు. హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్. భారతదేశం యొక్క వేగంగా అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాల ప్రకృతి దృశ్యంలో ముందంజలో ఉంది, వ్యూహాత్మకంగా అధిక-నాణ్యత మరియు విశ్వసనీయమైన ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ మరియు కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) కాంట్రాక్టు సేవలను అందించడానికి అంకితమైన వ్యాపారాన్ని అభివృద్ధి చేయడంలో ముందుంది. దేశ నిర్మాణ ప్రక్రియలో పెరుగుతున్న డిమాండ్‌కు ప్రతిస్పందిస్తూ, హెచ్ఎమ్పిఎల్ పరిశ్రమలో కీలకమైన ఆటగాడిగా వేగంగా ఉద్భవించింది.

## వినాయకుడి లడ్డును రూ.3,85,000లకు దక్కించుకున్న బిఆర్ఎస్ నాయకులు పివి భాస్కర్ రెడ్డి: అభినందించిన ఎమ్మెల్యే వివేక్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 19 (నవభూమి ప్రతినిధి):** ఎ,స్ఆర్ నాయక్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గణనాథుని వద్ద జరిగిన లడ్డూ వేలంబాటలో బిఆర్ఎస్ నాయకుడు పి.వి భాస్కర్ రెడ్డి 3,85,000 రూపాయలకు దక్కించుకున్నారు అనంతరం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేశ్రీ కేపీ వివేకానంద గారిని కలిసి లడ్డు ప్రసాదం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుబ్బల లక్ష్మీనారాయణ గారు, బొలిశెట్టి దుర్గారావు గారు పాల్గొన్నారు

## ఘనంగా స్పందన మూడవ బ్రాంచ్ డిజిటల్ స్టూడియో ప్రారంభోత్సవం






**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :**గురువారం రోజు వనస్థలిపురం పరిధిలోని హిల్స్ ఫేస్ 2 ఎస్ బి హెచ్ రోడ్ గణేష్ టెంపుల్ సమీపంలో స్పందన మూడవ బ్రాంచ్ డిజిటల్ స్టూడియో ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది స్టూడియో యజమాని కలాల్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి క్షణాన్ని ఒక మధుర జ్ఞాపకంగా చూపించగలిగేది ఏదైనా ఉన్నదంటే అది ఒక ఫోటో మాత్రమేనని ఈ సందర్భంగా అన్నారు చక్కటి కెమెరాలతో అధునాతనమైన కెమెరాలు వీడియోలు పెండ్లిల్లు పుట్టినరోజు శుభకార్యాలు నాణ్యమైన అందుబాటు ధరలలో మా వద్ద అన్ని రకాల ఫోటో ఫ్రెమ్స్ ఆయిల్ ప్రింట్ ప్రేమ్స్ , గ్లాస్ ప్రేమ్స్ , డిజిటల్ ప్రేమ్స్ , డబ్బా ప్రేమ్స్, అవుట్డోర్ యూనిట్స్ చేయుటకు సంతోషిస్తున్నామని ఈ సందర్భంగా అన్నారు ఫోటో అనేది ఒక చక్కటి ప్రతిబింబమని అన్నారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీపీ కార్యాలయంలో పార్టీలతో సమావేశం

**చొప్పదండి, సెప్టెంబర్19 (నవభూమి):** చొప్పదండి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో వేణుగోపాలరావు రాజకీయ పార్టీల నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు.

# దేశానికే ఆదర్శంగా స్కిల్ యూనివర్సిటీ

- పారిశ్రామికవేత్తలదే కీలక భాగస్వామ్యం
- బోర్డు సభ్యులు, పారిశ్రామికవేత్తల సమావేశంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్,19, నవభూమి ప్రతినిధి–** రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ఆ బాధ్యతను యూనివర్సిటీ బోర్డుకు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు, ప్రముఖ కంపెనీలు ఈ యూనివర్సిటీలో భాగస్వామ్యం పంచుకోవాలని, యువతకు నైపుణ్యాలు నేర్పించి ఉపాధి కల్పించేందుకు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున యూనివర్సిటీకి 150 ఎకరాల స్థలంతో పాటు రూ.100 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు స్కిల్ యూనివర్సిటీ లో భాగస్వామ్యం పంచుకోవాలని, యూనివర్సిటీ పూర్తి స్థాయి నిర్వహణకు కార్పస్ ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. యూనివర్సిటీలో భవనాల నిర్మాణానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తమ కంపెనీల పేర్లను లేదా దాతల పేర్లను ఈ భవనాలకు పెట్టాలని అధికారులకు సూచించారు. వీలైనంత వేగంగా తమ ఆలోచనలను ఆచరణలోకి తెచ్చామని, ఇకపై యూనివర్సిటీ బాధ్యతను బోర్డు ఛైర్మన్ మహీంద్రా ఆనంద్కు అప్పగిస్తున్నామని అన్నారు. ఈ రంగంలో అనుభవంతో పాటు ప్రత్యేక గుర్తింపు ఉన్న మహీంద్రా ఆనంద్ స్కిల్ యూనివర్సిటీకి తన బ్రాండ్ ఇమేజీని తీసుకువస్తారనే నమ్మకం ఉందని అన్నారు. తమ ప్రభుత్వం ఇప్పటి నుంచి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై దృష్టి సారిస్తుందని చెప్పారు. దాదాపు 200 ఎకరాల్లో స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పి.. 2028 ఒలింపిక్స్లో ఇండియాకు గోల్డ్ మెడల్ తీసుకురావాలనే లక్ష్యంతో క్రీడాకారులకు శిక్షణను అందిస్తామని అన్నారు. ఈ యూనివర్సిటీ యూనివర్సిటీ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ముఖ్యమంత్రి పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిధుల ఇబ్బంది లేదని.. రూ. 3 లక్షల కోట్ల బడ్జెట్లో వెయ్యి కోట్లు ఖర్చయినా భరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఆర్థిక సహకారానికి మించి, రాష్ట్రంలోని అందరు పారిశ్రామికవేత్తలు, వ్యాపార వాణిజ్యవేత్తలు ఆశించినంత చొరవ ప్రదర్శించాలని.. తగిన భాగస్వామ్యం, బాధ్యతలను పంచుకోవాలని కోరుతున్నట్లు చెప్పారు. తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ బోర్డుతో పాటు రాష్ట్రంలోని వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో సమావేశమయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, యూనివర్సిటీ బోర్డు చైర్మన్ ఆనంద్ మహీంద్రా, కో చైర్మన్ శ్రీని రాజు, బోర్డు సభ్యులు పి.దేవయ్య, సుచిత్రా ఎల్లా, సతీష్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డితో పాటు ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. బోర్డు సభ్యులు మనీష్ సభర్వాల్, సంజీవ్ బిక్చందానీ, ఎంఎం మురుగప్పన్, డాక్టర్ కేపీ కృష్ణన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. స్కిల్ యూనివర్సిటీ చేయాలనే తన ఆలోచనలతో పాటు భవిష్యత్తు ఆకాంక్షలను ఆయన యూనివర్సిటీ బోర్డుతో, రాష్ట్రంలోని వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు, వివిధ కంపెనీల ప్రతినిధులతో పంచుకున్నారు. డిగ్రీలు, పీజీ పట్టాలు ఉంటే సరిపోదని, ఇంజనీరింగ్ పూర్తి చేసిన లక్షలాది మంది యువకులు ఒక ఉద్యోగం ఇప్పించండని తన వద్దకు వస్తున్నారని ముఖ్యమంత్రి తనకు ఎదురైన కొన్ని అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఏటేటా లక్షలాది మంది యువకులు డిగ్రీలు, పీజీలు, ఇంజనీరింగ్ పూర్తి చేస్తున్నారని.. కానీ అందరూ ఉద్యోగాలు సాధించలేకపోతున్నారని అన్నారు. మరోవైపు పరిశ్రమల అవసరాలకు సరిపడే మానవ వనరుల కొరత ఉందని చెప్పారు. ఈ అంతరాన్ని తొలిగించేందుకు స్కిల్ యూనివర్సిటీ నెలకొల్పాలనే ఆలోచన చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అందరికీ సరిపడేన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఉండవని, వివిధ రంగాలతో పాటు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు నేర్చుకుంటే యువత ఉపాధికి ఢోకా ఉండదని చెప్పారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సంబంధించి కీలక అంశాలను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్బాబు పారిశ్రామికవేత్తలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ ను ప్రపంచ స్థాయి ఆకర్షణీయ గమ్య స్థానంగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకుందని అన్నారు. ఇందులో భాగంగా కొత్తగా ఫ్యూచర్ సిటీని నెలకొల్పుతుందని, ఇప్పటికే అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని అన్నారు. ముఖ్యమంత్రి స్వీయ ఆలోచనతో త్వరలోనే స్కిల్ యూనివర్సిటీ లో కొత్త కోర్సులు ప్రారంభమవటం ఆనందంగా ఉందన్నారు.

**తెలంగాణకు సత్తా ఉంది ఆనంద్ మహీంద్రా**

తెలంగాణ నుంచి నైపుణ్యం కలిగిన యువతను ప్రపంచానికి అందించాలన్న ముఖ్యమంత్రి ఆలోచన గొప్పదని యూనివర్సిటీ బోర్డు ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. మంచి విజన్ ఉన్న సమర్థ నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అంటూ కొనియాడారు. అందుకే యూనివర్సిటీ బోర్డు చైర్మన్ గా ఉండాలని సీఎం కోరగానే ఒప్పుకోవాల్సి వచ్చిందని ఆనంద్ మహీంద్రా అన్నారు. సాధారణంగా ప్రభుత్వాలు సబ్సిడీలు, ఆకర్షణీయ పథకాలకు ఎక్కువ ప్రాధాన్యమిస్తాయని, కానీ యువతను నిపుణులుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఆలోచించిన తీరులోనే దార్శనికత ఉందని ఉందని అభినందించారు. తెలంగాణలోనే అతి పెద్ద యూఎస్ కాన్సులేట్ ఉందని, ఎక్కువ మంది ఇక్కడి నుంచే అమెరికాకు వెళుతున్నారని గుర్తు చేశారు. అలాంటప్పుడు ప్రపంచానికి నైపుణ్యమున్న యువతను అందించే గమ్యస్థానంగా తెలంగాణ నిలబడుతుందనడంలో సందేహం లేదన్నారు. ముఖ్యమంత్రి కల నిజం కావాలని, ఆయన ఆశయం నెరవేరాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

**వచ్చే నెల నుంచే కోర్సులు**

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కోర్సులు ఈ ఏడాది నుంచే ప్రారంభించాలని యూనివర్సిటీ బోర్డు నిర్ణయించింది. దసరా పండుగ తర్వాత అక్టోబర్ నెలలో కోర్సులను ప్రారంభించనున్నట్లు సూచన ప్రాయంగా వెల్లడించింది. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా (ఈఎస్సీఐ)లో తాత్కాలికంగా కోర్సులను నిర్వహించనుంది. ముందుగా హెల్త్ కేర్, ఈ కామర్స్ అండ్ లాజిస్టిక్స్ కోర్సులను ప్రారంభించనుంది. ఈ కోర్సుల నిర్వహణకు అపోలోతో పాటు ఏఐజీ, లెన్స్ కార్ట్, ఫ్లిఫ్ కార్ట్, అమెజాన్, అల్కార్గో, ప్రొ కనెక్ట్, ఓ9 సొల్యూషన్స్ కంపెనీలు ముందుకొచ్చాయి. తొలి ఏడాది రెండు వేల మందికి శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది

# ఎంపీ రఘునందన్ రావుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం

**హైదరాబాద్ సెప్టెంబర్19 (నవభూమి):** మెదక్ ఎంపీ రఘునందన్ రావుపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సుమోటో క్రిమినల్ కోర్టు ధిక్కరణ పిటిషన్గా సీజే ధర్మాసనం పరిగణలోకి తీసుకుంది. న్యాయవ్యవస్థపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ సీజేకు హైకోర్టు న్యాయమూర్తి లేఖ రాశారు. ఎన్కన్వెన్షన్ కూల్చివేతపై హైకోర్టు ఇచ్చిన స్టే పై రఘునందన్ వ్యాఖ్యలు చేశారని న్యాయమూర్తి తెలిపారు. ఆగస్టు 24న రఘునందన్ రావు మీడియా సమావేశం ఏర్పాటు చేసి న్యాయవ్యవస్థకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారని న్యాయమూర్తి వెల్లడించారు. న్యాయవ్యవస్థను రఘునందన్ రావు అగౌరవ పరిచారని న్యాయమూర్తి లేఖలో పేర్కొన్నారు. ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల న్యాయస్థానం ప్రతిష్ట మసకబారుతోందని న్యాయమూర్తి లేఖలో వివరించారు. కోర్టు ధిక్కరణ పిటిషన్గా ఎందుకు పరిగణనలోకి తీసుకోరాదో వివరణ ఇవ్వాలంటూ రఘునందన్ రావుకు సీజే ధర్మాసనం నోటీసులు




జారీచేసింది.

# వినాయకుడి లడ్డును రు.1,3100లకుదక్కించుకున్న పూజ స్టోర్ యాజమాని పండరీ

## వినాయకుడి లడ్డును రు.75 వేలకు దక్కించుకున్న పులి మామిడి పవన్







**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్:, 19:(నవభూమి ప్రతినిధి)** సూరారం మార్కెట్ లో మార్కెట్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన వినాయక నిమజ్జనం సందర్భంగా చేపట్టిన శోభయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా వేలం పాటలో లడ్డు ప్రసాదంను 1,31,000 వేలకు పండరి పూజ స్టోర్ కైవసం చేసుకోంది. చిన్న లడ్డు ప్రసాదంను పులిమామిడి పవన్ 75 వేలకు కైవసం చేసుకున్నారు. వినాయక శోభ యాత్రలో సూరారం మార్కెట్ అసోసియేషన్ కమిటీ పెద్దలు, యువకులు, మహిళలు ఉత్సాహంగా నృత్యాలు చేస్తు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఓం శాంతి పండిత్, ప్రేమ్ చందర్, ప్రభాకర్ గుప్త, అర్జున్ బాటి, ఆకాష్ బాటి, అక్షయ్ బాటి, మహేష్, మున్నా లాల్ భాటి, నాగరాజు గుప్త, శ్రావణ్, మనోజ్, రంజిత్ స్థానికులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# వినాయకుడి నిమజ్జనంలో పాల్గొన్న రావుల శేషగిరి



**నవభూమి/ కుత్బుల్లాపూర్-** చింతల డివిజన్ న్యూ లాల్ బహుదూర్ నగర్ పరిధిలో రాకేష్ ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో వినాయక నిమర్జనంలో పాల్గొన్న బిజెపినాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు





# సమిష్టి కృషితో సీఎం కప్ 2024ను విజయవంతం చేద్దాం

**హైదరాబాద్, సెప్టెంబర్ 19, నవభూమి ప్రతినిధి-** క్రీడా సంఘాల ప్రతినిధులతో సీఎం కప్ సన్నాహక సమావేశం పోటీల నిర్వహణలో క్రీడా సంఘాల సహకారం అవసరం: స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి త్వరలో నిర్వహించబోయే సీఎం కప్ 20 24లి విజయవంతానికి క్రీడా సంఘాల సహకారం ఇంత అవసరమని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి అన్నారు. ఈరోజు ఎల్ బి స్టేడియంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో క్రీడా సంఘాల ప్రతినిధులతో సీఎం కప్ 20 24 సన్నాహక సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా చైర్మన్ కే శివసేనారెడ్డి మాట్లాడుతూ,**

గ్రామీణ యువ క్రీడా ప్రతిభకు ప్రోత్సాహం కల్పించే లక్ష్యంతో,మట్టిలోమాణికాలను గుర్తించే ఉద్దేశంతో లిచీఫ్ మినిస్టర్ కప్ - 2024 నిర్వహించాలని తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ భావిస్తుందని వివరించారు. నాలుగు అంచెల్లో గ్రామీణ, మండల, జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఇందుకోసం సాంకేతికంగా మరియు నిర్వహణపరంగా క్రీడా సంఘాల మద్దతు అవసరమని ఆయన అన్నారు. ఎన్నెన్నో టోర్నమెంట్లు నిర్వహించిన క్రీడా సంఘాల ప్రతినిధుల, అనుభవజ్ఞుల సలహాలు సూచనలతో ఈ సీఎం కప్ ను విజయవంతం చేద్దామని ఆయన కోరారు. గతంలో మాదిరి కాకుండా మరింత మెరుగ్గా గ్రామీణ యువ క్రీడా ప్రతిభను ప్రోత్సహించే విధంగా ఈ క్రీడోత్సవాలు జరగాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. సీఎం కప్ నిర్వహణలో పారా క్రీడాంశాలకు కూడా తగిన ప్రాధాన్యత ఇస్తామని, ఇందుకోసం అసలైన ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని ఆయన తెలిపారు గత పది సంవత్సరాల నుండి క్రీడారంగాన్ని పూర్తిగా విస్మరించిన కెసిఆర్ ప్రభుత్వం.. క్రీడా సంఘాల సమస్యలను ఏమాత్రం పట్టించుకోలేదని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు దశలవారీగా క్రీడారంగా అభివృద్ధికి పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్లాలని పట్టుదలతో ఉన్నారని ఆయన తెలిపారు. సంఘాల అన్ని రకాల సమస్యలను పరిష్కరించడానికి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ సిద్ధంగా ఉందని చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి బాలాదేవి మాట్లాడుతూ, సీఎం కప్ నిర్వహణ విజయవంతం కొరకు వివిధ సంఘాలు ఆయా జిల్లా సంఘాల ప్రతినిధుల ద్వారా కృషి చేయాలని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలను రాతపూర్వకంగా స్పోర్ట్స్ అథారిటీకి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి, రవీందర్, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ ప్రతినిధులు జగదీశ్వర్ యాదవ్,ప్రేమ్ రాజ్ మహేశ్వర్ వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు









## గణనాథుని కృపతో రాష్ట్రంలో

# అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి
- కెపిహెచ్‌బి కాలనీ టెంపుల్ బస్ స్టాప్ వినాయక మండపం వద్ద నిర్వహించిన కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్న సునీత మహేందర్ రెడ్డి




**కూకట్పల్లి, సెప్టెంబర్ 19, (నవభూమి ప్రతినిధి) :** గణనాథుని కృపతో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి టెంపుల్ బస్ స్టాప్ లో కే.పీ.హెచ్.బి. కాలని కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం




నిర్వహించిన కుంకుమ పూజ కార్యక్రమంలో ఆమెతో పాటు కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి సతీమణి శేరి మమత లు పాల్గొన్నారు. అనంతరం ముత్తయిదువలచే కుంకుమ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కె.పి.హెచ్.బి కాలనీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సనాతన ధర్మాన్ని పెంపొందించే విధంగా మన సాంస్కృతిని గౌరవించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి ఔత్సాహిక కళాకారులలో నెలకొన్న సృజనాత్మకతను వెలికితీయడం అభినందనీయమన్నారు. గణనాథుని దర్శించుకుని కుంకుమ పూజలు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి సంజీవ్ రావు, అరవింద్ రెడ్డి, మేకల మైకల్, మహిళా నాయకురాలు రేష్మ, రజిత, జోజమ్మ, దేవ సహాయం రవి, లక్ష్మీనారాయణ, అబ్దుల్ బాకీ, గోవింద గౌడ్, కమిటీ సభ్యులు రాజేష్ గౌడ్, లుంగీ రాజు, రాజు ముదిరాజ్, పిడికిలి గోపాల్ చౌదరి, రామకృష్ణ రెడ్డి, లక్ష్మీ, ఆర్ కె, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్ ఉన్ నబి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్








**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 1 (నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ని చింతల్ డివిజన్ రోడా మేస్త్రి నగర్ 'మజీద్ అక్సా, జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్, గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్ లలో జరిగిన 'మిలాద్ ఉన్ నబి' వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇస్లాం మత స్థాపకులు మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా నిర్వహించుకున్న 'మిలాద్ ఉన్ నబి' వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, ముస్లిం సోదరులందరికీ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జహంగీర్ భాయ్, బండి శ్రీనివాస్ గౌడ్, సయ్యద్ రషీద్, అఫ్జల్, జహంగీర్, తౌసీఫ్, షాకీర్, మధు, జమీల్, జఫ్ఫార్ తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ సహా బిఆర్ఎస్ నాయకుల హౌజ్ అరెస్టులు: తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్ , సెప్టెంబర్ 19, నవభూమి ప్రతినిధి-** మంత్రులు వచ్చి నర్సంపేట మెడికల్ కాలేజీ, జనరల్ ఆసుపత్రి ప్రారంభిస్తున్నారన్న కారణంతో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సహా, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను హౌజ్ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. మెడికల్ కాలేజీ మంజూరు చేసి జిల్లా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చింది కేసీఆర్ , బిఆర్ఎస్ ప్రభుత్వం అయితే, ఆ ఘనతను తమ ఖతాలో వేసుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుటిలయత్నానికి పాల్పడుతున్నది. ప్రజా పాలన అంటూ ప్రతిపక్ష నాయకులను అరెస్టులు, అప్రజాస్వామికమైన చర్య. హౌజ్ అరెస్ట్ చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి సహా, బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

# మహిళా కార్పొరేటర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే, ఊరికించి కొట్టుడే

■ కుత్బుల్లాపూర్ వికలాంగుల సంఘ నాయకులు





**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 19 (నవభూమి ప్రతినిధి) :** గురువారం ఉదయం సూరారం కాలనీ ఓంజెండా వద్ద మహిళా కార్పొరేటర్ ను వికలాంగురాలు అని చెప్పిన పార్టీలు మార్చుతు కాంగ్రెస్ లోకి వెళ్లిన శ్రీధర్ ఫోటోకు చెప్పులతో కొట్టి, నిరసన తెలియజేసిన ఉమా, రమేష్, వాణిలు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ మహిళా కార్పొరేటర్ వికలాంగురాలు అని అనుచిత వ్యాఖ్యలు చేస్తే చెప్పు దెబ్బలు తింటారు. శ్రీధర్ నీవు ఒక కబ్జా కోరువు, నీవు పార్కు స్థలాలను కబ్జా చేయడానికి వెళ్ళింది నిజాం కదా? ఆరోగ్యంగాఉన్నమహిళానువికలాంగురాలు అంటావా సిగ్గులేదా నీకు? వికలాంగులు అంటే నీకెందుకు చిన్నచూపు, వికలాంగులు రాజకీయాలలో ఉండకూడదా అని నిన్ను ప్రశ్నిస్తున్న నీవు నిజంగా కాంగ్రెస్ వాడివే అయితే అధికారం లోకి వస్తే వికలాంగుల పెన్షన్ పెంచుతాము అని దొంగ హామీని నిజం చేయి. చేతనైతే మా పెన్షన్ ను పెంచేలా చూడు అంతే కానీ చిల్లర మాటలు మాట్లాడకు. ప్రజలను దోచుకొని తిరిగే లుచ్చావు నీవు మహిళాల గురించి మాట్లాడే అర్హత నీకు లేదు అని హెచ్చరిస్తూన్నాముఇప్పుడు ఫోటో కి చెప్పులతో కొడుతున్నాం్ మళ్ళీ మాట్లాడితే వికలాంగులంతా కలిసి నీ బట్టలు విప్పి, చెప్పులు మేడలో వేసి చెప్పులతో కొడతామని హెచ్చరిస్తున్నాము. కుత్బుల్లాపూర్ వికలాంగుల సంఘ నాయకులు, సభ్యులు,మహిళా నాయకులు తదితరులు అన్నారు.

# నేడు మిల్లాదున్-నబీ వేడుక

■ ప్రవక్త ముహమ్మద్ జన్మదిన వార్షికోత్సవాన్ని జరుపుకుంటోన్న మైనార్టీలు

■ డా.కోట నీలిమ సనత్ నగర్ ఇంచార్జి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరు భారీగా హాజరైన మైనార్టీలు



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 19 (నవభూమి ప్రతినిధి),** సనత్ నగర్: మిలాదున్-నబీ కార్యక్రమం నేడు విజయవంతంగా నిర్వహించబడింది, ఇది ప్రవక్త ముహమ్మద్ జన్మదిన వార్షికోత్సవాన్నిజరుపుకుంటోంది. ఈ కార్యక్రమం శాంతి, దయ, ఐక్యత వంటి విలువలను ప్రధానంగా ప్రదర్శించింది, మరియు ఈ సందర్భంగా సుమారు అనేక మంది సమాజం నుండిహాజరయ్యారు. డాక్టర్ కోట నీలిమా, సనత్ నగర్ ఇన్‌చార్జి, ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరై మిలాదున్-నబీ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె ప్రవక్త బోధనలను పాటిస్తూ, సేవ మరియు సహానుభూతితో జీవించడం ఎంత ముఖ్యమో ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో వివిధ వక్తలు మిలాదున్-నబీ యొక్క ప్రాముఖ్యతను అది మనుషులకి ఎలా స్ఫూర్తిని స్తుందోగురించి మాట్లాడారు. పవిత్ర ఖురాన్ నుండి పఠనాలు మరియు సాంస్కృతిక ప్రదర్శనలు కార్యక్రమంలో భాగంగా ఉండి, ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత మెరుగుపరిచాయి. కార్యక్రమం శాంతి, ఐక్యత మరియు ప్రజల సుభిక్షత కోసం ప్రార్థనలతో ముగిసింది. ఈ కార్యక్రమంలో మనోజ్, శివ, అనురాగ్, శశాంక్ మరియు అన్ని కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి నిఖిల్



**చింతకాని, నవభూమి, సెప్టెంబర్ 19:** అంకిత భావంతో పనిచేసి గ్రామ ప్రజల మనసుల్లో నిలిచిపోయిన పంచాయతీ కార్యదర్శి నిఖిల్ అని పందిళ్ళపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఇనుకుళ్ళ నాగసూరారెడ్డి కొనియాడారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి వైకోయిన నిఖిల్ ను గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగసూరారెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లగా పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన నిఖిల్ గ్రామ అభివృద్ధికి సమర్థవంతంగా పనిచేశారన్నారు. గ్రామ సమస్యలు పరిష్కరించడంలో తనదైన శైలిలో ప్రజలకు చేరువై గ్రామ ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకున్నారన్నారు. గ్రామంలో ప్రతి సమస్యను దగ్గరుండి పరిష్కరించిన నిఖిల్ బదిలీపై వెళ్లడం గ్రామ ప్రజలకు బాధగా ఉన్న అధికారులు బదిలీపై వెళ్లడం సాధారణమన్నారు. గ్రామ ప్రజలు అందరం నిఖిల్ సేవలను గుర్తుంచుకుంటామని అన్నారు. గ్రామంలోనే ఉండి సమర్థవంతంగా పనిచేసిన కార్యదర్శిగా నిఖిల్ ఎక్కడున్నా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ సర్పంచ్ గా ఇనుకుళ్ళ పుల్లారెడ్డి కార్యదర్శిగా నిఖిల్ గ్రామంలో చేపట్టిన కార్యక్రమాలు ప్రజలు ఎప్పుడు గుర్తుంచుకుంటారని తెలియజేశారు. బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి నిఖిల్ మాట్లాడుతూ పందిళ్ళపల్లి గ్రామ ప్రజలు రాజకీయ పార్టీల నాయకులు నాకు ఎంతో తోడ్పాటు అందించారని వారందరికీ ఋణపడి ఉంటానని అన్నారు పందిళ్ళపల్లి కార్యదర్శిగా పనిచేసిన నాకు ఎంతో ఆత్మ సంతృప్తిని ఇచ్చిందన్నారు. మొదటిసారిగా ఉద్యోగం సంపాదించిన నేను పందిళ్ళపల్లిలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ముఖ్యంగా నాగసూరారెడ్డి ఇచ్చిన సహాయ సహకారాలు మరువలేనిమని, నన్ను కుటుంబ సభ్యుడిగా చూసుకున్నారని కొనియాడారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆనం ప్రభాకర్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని దర్శించుకోని పూజలు నిర్వహించిన ఎమెల్సీ శంభీపూర్ రాజ్





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 9(నవభూమి ప్రతినిధి)** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు బౌరంపేట్ లో రైసింగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమెల్సీ, శంభీపూర్ సందర్శించారు. ఈ సందర్భంగా వినాయకుడుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ అందరికీ మంచి జరగాలని ఆ విఘ్నేషుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, కౌన్సిలర్ విష్ణు వర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్, పోలీస్ గోవింద్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్లు భీమ్ రెడ్డి, సత్తి రెడ్డి, వార్డు ప్రెసిడెంట్ ఎస్, మహిపాల్ రెడ్డి, రైసింగ్ యూత్ సభ్యులు పీసరీ వెంకట్ రెడ్డి, పీసరి తిరుపతి రెడ్డి, అక్షయ్ రెడ్డి, రాకేష్ ముదిరాజ్, అభిషేక్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సంబంధించి కీలక అంశాలను పారిశ్రామికవేత్తలకు వివరించిన అధికారులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 19, నవభూమి ప్రతినిధి-** స్కిల్ యూనివర్సిటీ నిర్వహణకు ప్రభుత్వం తరపున రూ.100 కోట్లు కేటాయిస్తామని తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. యూనివర్సిటీ పూర్తిస్థాయి నిర్వహణకు కార్పస్ ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలని కోరిన సీఎం. ఎవరికి తోచిన విధంగా వారు వివిధ రూపాలలో యూనివర్సిటీ నిర్వహణకు సహకారం అందించాలని కోరిన సీఎం. ఈ ఏడాది నుంచే స్కిల్ యూనివర్సిటీలో ప్రారంభించే పలు కోర్సుల వివరాలను పారిశ్రామికవేత్తలకు వివరించిన అధికారులు. తెలంగాణ నుంచి నైపుణ్యం కలిగిన యువతను ప్రపంచానికి అందించాలన్న ముఖ్యమంత్రి ఆలోచన గొప్పదని కొనియాడిన ఆనంద్ మహీంద్రా. మంచి విజన్ ఉన్న నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అంటూ ప్రశంస. అందుకే యూనివర్సిటీ బోర్డు చైర్మన్ గా ఉండాలని ఆయన కోరగానే ఒప్పుకున్నానన్న ఆనంద్ మహీంద్రా.




రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా పదవీబాధ్యతలు స్వీకరించిన రాణికుముదిని

## ఎమ్మెల్యే,మహిళా కార్పొరేటర్‌పై చేసిన వ్యాఖ్యలపై

# బీఆర్ఎస్ నాయకుల ఫైర్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 19 (నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద్ పై , మహిళా కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి పై కొందరు కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచితవ్యాఖ్యలను నిరసిస్తూ నిన్న సాయంత్రం చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పలు డివిజన్లకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాల్లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రజల చేత తిరస్కరించబడి స్వలాభం కోసం అధికార పార్టీ లో చేరిన మీరా. మచ్చలేని మా నాయకుడిని విమర్శించేది...డైవర్షన్ పాలిటిక్స్ కుత్బుల్లాపూర్ లో నడువయ్...అభివృద్ధి అంటే ఇంట్లో ఉంటె తెలవదు. గల్లీ, గల్లీలో తిరుగుతే తెలుస్తుంది. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూలుస్తూ హైడ్రామా చేస్తామంటే ఊరుకునే నాయకుడు కాదు మా ఎమ్మెల్యే వివేకన్న. కూన శ్రీశైలం గౌడ్ నీకు కాంగ్రెస్ పార్టీలో ఏమైనా విలువ ఉందా....? అసలు ప్రోటోకాల్ పోస్ట్ ఏమైనా ఉందా....? ప్రహరీ గోడ దాటానోడు కూడా ఉరికించి కొడుతానని అంటున్నారు. - పద్మ, మహిళా నాయకురాలు, 130 డివిజన్.

జీహెచ్ఎంసి ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిచిన మహిళా కార్పొరేటర్ ను కించపర్చడమే కాంగ్రెస్ పార్టీ విధానమా., వికలాంగులను అగౌరవ పరుస్తూ మాట్లాడే వాళ్ళు తస్మాత్ జాగ్రత్త. ఇంకోసారి ఇలా అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు. గుబ్బల లక్ష్మీ నారాయణ. రంగా రావు స్మశాన వాటికలను, నాళాలను కబ్జా చేసిన చరిత్ర నీది.సుభాష్ నగర్ ను నాశనం చేసిందే రంగా రావు.- శివాజీ, 130 డివిజన్ ప్రధాన కార్యదర్శి. బొడ్డు నీ గత చరిత్ర అందరికి తెలుసు. కీర్తిశేషులు కే.ఎం.పాండు గారి ఆశీర్వాదంతో అంబేద్కర్ నగర్లో గేదలు కాసిన నువ్వు ఈరోజు విలాసవంతమైన జీవితం అనుభవిస్తున్నావ్. మీకు నీ కుటుంబానికి రాజకీయ భిక్ష పెట్టింది కీర్తిశేషులు కేఎం పాండు గారు. ఈరోజు నీ గత చరిత్ర మరిచి వ్యాపార అభివృద్ధి కోసం పరాయి వాళ్లను చేరి పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నావు. నా అనుకున్న వారిని కించపరిచేలా మాట్లాడుటం మీ విజ్ఞతకే వదిలేస్తున్నా. "వివేకుడిని విజయవంతంగా గెలిపించుకున్నామన్న" మీరు ఎందుకు ఎంతలా మారిర్రు... బిఆర్ఎస్ ప్రభుత్వహయాంలో కెసిఆర్, కేటిఆర్, ఎమ్మెల్యే వివేకన్నకడుపులో పెట్టుకొని చూసుకుర్రు కదా. ఇంత అడ్డగోలుగా మాట్లాడడానికి నీకు నోరెలా వచ్చింది. - కిశోర్ చారి, ఉద్యమ కారుడు. మొన్నటి ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి ఒక్క ఎంపీ లేదు అన్నావ్ కదా. 8 మంది కాంగ్రెస్ ఎంపీలు రాష్ట్రం నుంచి ఉన్నారు. ఎన్ని నిధులు తెచ్చిర్రు. రాజకీయంగా తిరస్కరించబడిన నాయకులు మీరు. - సత్తి రెడ్డి, 131 డివిజన్ ప్రధాన కార్యదర్శి. సీనియర్లు అని చెప్పుకునే మీరు పదవుల్లో ఉండగా ఏమి అభివృద్ధి చేసిర్రో ప్రజలందరికీ తెలుసు. అభివృద్ధిని విస్మరిస్తే ప్రతిపక్ష పార్టీ శాసనసభ్యుడిగా మా నాయకుడు ప్రశ్నిస్తూనే ఉంటారు వేణు యాదవ్, ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమానికి అన్ని వర్గాల మద్దతు లభించింది కనుకే రాష్ట్రం ఏర్పడింది. ఎవరి దయా దాక్షణ్యాల మీదనో తెలంగాణ రాష్ట్రం ఏర్పడలేదు. ప్రజల్లో గుర్తింపు కోసం ఎమ్మెల్యే గారిపై అనవసర వ్యాఖ్యలు చేస్తే ఊరుకొం. ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే భూదేవి హిల్స్ లింక్ రోడ్డు అడ్డుకున్నది మీ కాంగ్రెస్ నాయకులే కాదా..? - రుద్ర అశోక్, 126 డివిజన్ అధ్యక్షులు. వద్దురా అయ్యా అని ప్రజలు అంటున్నా గజినీ మహమ్మద్ లాగా నీవు పోటీ చేస్తూనే ఉన్నావ్...ప్రజలు ఛీదరిస్తూనే ఉన్నారు...మీకు, మీ ఇంటి పక్కన వాళ్ళే ఓట్లు వేయరు. - నాని, 126 డివిజన్ యూత్ లీడర్. తన ఉనికిని చాటుకునే తొండ కూన శ్రీశైలం గౌడ్. ఎక్సపైరి అయిన నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం వాడుకుంటుంది.. ఏ ఎండకు ఆ గొడుగు పట్టె మీలాంటి నాయకులను చూస్తే సిగ్గేస్తుంది. ఎమ్మెల్యే గారు నిత్యం ప్రజల్లో ఉంటారు. మీ నాయకుడు ఏడున్నాడో ఆలోచించుకోండి. -ఎర్ర శంకరయ్య, 128 డివిజన్ అధ్యక్షులు.ఎమ్మెల్యే నిత్యం ప్రజల్లో ఉంటారు. మీ నాయకుడు ఏడుంటాడో మీరే ఆలోచించుకోండి. - సుధాకర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు. ప్రజలకు పైసల్ ఇస్తే గెలిపించరు, ప్రజల మనస్సులో ఉంటే గెలిపిస్తారు. 5 వేలకు 10 వేలకు ఇళ్ల వద్ద వసూలు చేసే వ్యక్తి జయరాం...నీవా మా నాయకుడిపై ఆరోపణలు చేసేది. మీ వసూళ్ల చిట్టాను సమయం వచ్చినపుడు ప్రజల ముందు ఉంచుతాం. ఎర్ర సాయి బంటిమీరు మాట్లాడుతుంటే పెద్ద కొండ వద్దకు వెళ్లి కుక్కలు మొరిగినట్టే ఉంది. మా నాయకుడు వివేకవంతుడు, విద్యావంతుడు, పేదలకు అండగా నిలిచే నాయకుడు, నిండు కుండలాంటి వ్యక్తి. - ప్రభాకర్ గుప్తఆరు గ్యారంటీలను డైవర్ట్ చేయడానికే ఈ పాలిటిక్స్. ఎమ్మెల్యే వివేకానంద్ గారి వ్యక్తిత్వం గురించి ఒక అమ్మను అడుగు, ఒక అక్కను అడుగు. వచ్చి రాని మాటలు మాట్లాడొద్దు. ఆల్రెడీ అయన మూడు సార్లు ఓడిపోయిండు. మీ మాటలతో ఇంకా అధఃపాతాళానికి తోక్కొద్దు. వయసుకు తగ్గ మాటలు మాట్లాడాలి. - అరుణ రెడ్డి, మహిళా నాయకురాలు. గత చరిత్ర గుర్తు చేసుకోండి. ఆ తర్వాత మాట్లాడండి.ఆరు గ్యారంటీలలో తులం బంగారం ఏమైంది. రైతు బంధు ఏమైంది. రుణ మాఫీ ఏమైంది. ఫి రేయంబెర్సమేట్ ఏమైంది. ఆరోగ్యశ్రీని ఎత్తేసారు. అభివృద్ధిలో పోటీపడండి. వ్యక్తిగత విమర్శల్లో కాదు. పిలిస్తే కనీసం 10 మంది కార్యకర్తలు రాని వారిని మీ వద్ద చేర్చుకున్నారు. కుంట సిద్దిరాములు, సీనియర్ నాయకులుపూటకో పార్టీ, గంటకో కండువా మార్చే నాయకులు మీరు. చోటా, మోటా నాయకులు 15 సంవత్సరాలు ఏ పొక్కులు పడుకుర్రు. వైఎస్ఆర్ ఉంటె తెలంగాణ రాష్ట్రం వచ్చేదా..? అంటుర్రు...తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి ఇష్టం లేదా..? 500 ఓట్లు కూడా రానోడు కూడా లీడరే. గజినీ మహమ్మద్ లాగా బీజేపీ,వైసిపీ, కాంగ్రెస్ అంటూ దండయాత్ర చేస్తనే ఉన్నావ్. నువ్వే సొంతంగా ఓ పార్టీ పెట్టరాదు. ఎక్కడో ఓ దగ్గర గెలుస్తావేమో.- సంపత్ గౌడ్. అసెంబ్లీలో మీ నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి మహిళలను కించపరిచినట్టు నువ్వు ఈడ మహిళా కార్పొరేటర్ పట్ల మాట్లాడుతున్నావు. నువ్వు మీ నాయుడునే ఫాలో అవుతున్నావా. మహిళలను కించ పరచడమేనా మీరు చేసేది. హేమలత, 129 మహిళా అధ్యక్షురాలు. ఆరు గ్యారంటీల అమలు ఒక్కరికైనా సంపూర్ణంగా జరిగిందా.... ఒకప్పుడు అడవిగా ఉన్న గాజులరామారం లోని బస్తీలు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలలో అన్ని మౌలిక వసతులు కల్పించి ఎంతో అభివృద్ధి చేసిన ఘనత మా నాయకుడు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ . ఒక్కసారి గాజుల రామారం డివిజన్ కి వచ్చి చూడు నాడు నీటి ఎద్దడితో ఉన్న కాలనీల్లో నేడు ఉన్న మంజీరా నీటి సరఫరా. ఇది మా నాయకుడు ఎమ్మెల్యే వివేకానంద్ చేసిన అభివృద్ధి. - పరిశే శ్రీనివాస్ యాదవ్, పాక్స్ డైరెక్టర్.తదతరులు.

## పంటలను పరిశీలించిన రైతు సంఘం సిపిఐ బాధ్యులు



**ఖమ్మం నవభూమి సెప్టెంబర్ 19:** అధికారులు గండ్ల పూడ్చి వేతలో చేసిన జాప్యం కారణంగా పంటలు ఎండిపోతున్నాయని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు తెలిపారు. గండిపడి 20 రోజులు కావస్తున్నా పూడ్చడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ రైతు సంఘం నాయకులతో కలిసి గురువారం చింతకాని, కొణిజర్ల మండలాల్లో ఎండుతున్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన గండ్లు పూడ్చి సాగునీటిని అందిస్తామని ప్రకటించి రెండు వారాలు గడిచినా నీటిని విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. యంత్రాలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరిగినప్పటికీ గండ్లు పూడ్చడానికి ఇంత సమయం తీసుకోవడం చూస్తుంటే రైతుల పట్ల, -వ్యవసాయ రంగం పట్ల ఉన్న నిర్లక్ష్యం అవగతమవుతుందని హేమంతరావు తెలిపారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేశారని వరదలకు తీవ్ర నష్టం వాటిల్లిందని హేమంతరావు తెలిపారు. మాగాణి భూముల్లో భారీ వర్షాలకు పెద్ద ఎత్తున గండ్లు పడ్డాయని మళ్లీ -వర్షం వస్తుందన్న ఆలోచనతో రైతులు మాగాణి భూముల్లో గండ్లు పూడ్చకపోవడంతో ఇప్పుడు సాగునీరు లేక పైర్లు ఎండుతున్నాయని -ఆయన తెలిపారు. ఇప్పటికే నది పరివాహక ప్రాంతాల్లో భూములకు తీవ్ర నష్టం వాటిల్లిందని అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పుడు మెరక భూముల్లో సైతం పైర్లు ఎండిపోతున్నాయని ఆయన తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన గండ్లు పూడ్చి సాగునీటిని అందించాలని ఆయన -డిమాండ్ చేశారు. ఒకట్రెండు రోజుల్లో సాగునీటిని వదలని పక్షంలో సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో నీటిపారుదల శాఖ కార్యాలయాన్ని, కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని రైతుల పక్షాన ఆందోళనలను ఉదృతం చేస్తామని హేమంతరావు హెచ్చరించారు. వరదల కారణంగా నష్టపోయిన భూములకు ఇచ్చే పరిహారంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఆయన కోరారు. కనిష్టంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25వేలు ఇవ్వాలని, నది పరివాహక ప్రాంతాల్లో సాగుకు పనికి రాకుండాపోయిన భూములకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టం -ఆధారంగా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎం ప్రజాప్రతినిధులు

**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 19: (నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మునిసిపాలిటీ డి.పోచంపల్లి 8వ వార్డులో ఈరోజు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు, కమిషనర్ సత్యనారాయణ స్థానిక కౌన్సిలర్లతో కలిసి పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు రోడ్లను శుభ్రం చేశారు. ప్లాస్టిక్ వాడొద్దు అని ప్లె కార్డులతో ప్రదర్శించారు..అనంతరం వార్డులోని ఉన్న బస్తీ దవాఖానను సందర్శించారు..ఈ కార్యక్రమంలో, కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, గోపాల్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ నల్తురి క్రిష్ణ, సీనియర్ నాయకులు జక్కుల శ్రీనివాస్ యాదవ్, కుంటి నాగరాజు, ఈ శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఈశ్వర్ ముదిరాజ్, మధు, నరేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








# పాలమాకుల కెజిబివి పాఠశాల ఆకస్మిక తనిఖీ

■ తనిఖీ చేసిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి , సెప్టెంబర్ 19 :**పాలమాకుల కెజిబివి పాఠశాల ను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ,సభ్యులు జిల్లా శంకర్,రాంబాబు నాయక్ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం రాత్రి కమిషన్ ఆకస్మికంగా పాఠశాలను తనిఖి చెసి విద్యార్థినిలతో ఉపాధ్యాయులతో మాట్లాడారు.అప్పటికి ఇప్పటికి మార్పు జరిగిందా అని అడిగారు.కొంత మారిందని విద్యార్థి నిలు చెప్పారు.సైన్స్ ల్యాబ్,లైబ్రరీ ఎర్పాటు చెయలెదన్నారు.బోజనం మంచిగానె పెడుతున్నారన్నారు. ఎస్.ఒ,ఎఎన్ యం ,పిఇటి లను భర్తి చెయలెదన్నారు.స్కావెంజర్ లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. శానిటరి ప్యాడ్ బర్నింగ్ యంత్రాన్ని స్టోర్ రూమ్ లో పెట్టారని ,మిషన్ అన్ చెయడం లేదని చెప్పారు.సా లార్ జింగ్ విజ్ఞాన యాత్రకు వెళ్ళమన్నారు.కమిషన్ చైర్మన్ కిచెన్ ను పరిశీలించి అన్నం,కూరను పరీశిలించి విద్యార్థి నిల సంఖ్యకు కూర సరిపొతాదాని ప్రశ్నించారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ కెజిబివి విద్యాలయం కొంత కనీస వసతులు మెరుగుపడ్డాయన్నారు.ఎస్.ఒ,ఎఎన్ యం,పిఇటి,స్కావెంజర్ లను భర్తీ చెసెవిధంగా కలెక్టర్ తో మాట్లాడుతానని హమి ఇచ్చారు.పరిసరాలను యుద్ద ప్రాతిపదికన పూర్తి చెసి అవరణను పరిశుభ్రంగా మార్చాలన్నారు. విద్యార్థినీలు బాగా చదువుకొవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన ,పులి నవీన్ తదితరులు పాల్గొన్నారు.






# మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

■ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

■ ఎల్లమ్మబండలోని పీజేఆర్ నగర్ కాలనీలో ఉన్న దర్గా ప్రాంగణంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 19, (నవభూమి ప్రతినిధి) :** మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శ్రీ మహ్మద్ ప్రవక్త జన్మదినం రోజున జరుపుకునే మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లోని పీజేఆర్ నగర్ కాలనీ లో ఉన్న దర్గా ప్రాంగణంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. షౌకత్ అలీ మున్నా, ముజీబ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ తో పాటు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ లు ముస్లిం సోదరులతో కలిసి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ"మిలాద్-ఉన్-నబీ" శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రేమ, సోదరభావం, ధర్మ చింతన ప్రతి మానవుడిలో ఉండాలని సూచించారు. సర్వమానవ సమానత్వం, శాంతి స్థాపనే లక్ష్యంగా సాగిన మహ్మద్ ప్రవక్త బోధనలతో స్ఫూర్తి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్,కాశినాథ్ యాదవ్, మరేళ్ల శ్రీనివాస్, మూర్తుజా, కైసర్, మల్లేష్, షాహీద్ అలీ, షకీల్ మున్నా, ఖాజా మియా, ఇంతియాజ్, మౌలానా, బషీర్, అస్లాం, అహ్మద్, సుల్తాన్, ఇక్బాల్, సలీమ్, అలీ, హాలిమ్, అంజాద్, షకీల్, పోశెట్టిగౌడ్, మహేష్, విలన్ శివ, షేక్ బీబీ, పుట్టం దేవి, తదితరులు పాల్గొన్నారు.




## ధర్మాన్ని ప్రజలకు బోధించిన గొప్ప మహనీయుడు మహమ్మద్ ప్రవక్త : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 19:(నవభూమి ప్రతినిధి)** చింతల్ డివిజన్ రొడా మేస్త్రి నగర్ లోని హాజీ అలీ మస్జిద్ వద్ద నిర్వహించిన మిలాద్ ఉల్ నబీ వేడుకలకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ ఇస్లాం మత స్థాపకులు ప్రవక్త మహమ్మద్ పుట్టినరోజును పండుగగానిర్వహించుకున్న రోజే "మిలాద్ – ఉల్– నబీ" అని అన్నారు. ఈ సంధర్బంగా ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశార.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ సీనియర్ నాయకులు మాక్సూద్ అలీ, మసీద్ పెద్దలు అధ్యక్షులు సదర్ రషీద్ భాయ్, ఉస్మాన్ భాయ్, మసీద్ ఇమామ్ సయ్యద్ రియాజ్, మిలాద్ కమిటీ అధ్యక్షులు సలీం బాయ్, ఫిరోజ్ భాయ్, సయిాద్ బాయ్, వహీద్ అలీ, నిజాం భాయ్, యూనుస్ భాయ్, శౌకత్ అలీ, దుర్గా రావు తదితరులు పాల్గొన్నారు.








## సౌతంత్య్ర సమరయోధులు, తెలంగాణ ఉద్యమకారుడు, సింగిరెడ్డి మాధవ రెడ్డి వర్ధంతి సభలో వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ సునితా మహేందర్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 19:** సౌతంత్ర సమరయోధులు, తెలంగాణ ఉద్యమకారుడు కీ:శే సింగిరెడ్డి మాధవరెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, ,వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి, ముఖ్య నాయకులతో కలిసి నివాళులర్పించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయాల వద్ద దళితులకు ప్రవేశం వుందని
# బోర్డులు ఏర్పాటు చేయాలి

- జిల్లా అధికారులను ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టి కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య

**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి , సెప్టెంబర్ 19:** రాష్ట్రంలో ని ప్రతి దేవాలయం వద్ద దళితులకు అలయ ప్రవేశం వుందని బోర్డులు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు.
ఎస్సీ,ఎస్టీ అత్యాచార సంఘటనల పై పోలిస్ రెవెన్యూ అధికారులు అలసత్వం వహించవద్దని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య స్పష్టం చేశారు. నారయణ పేట జిల్లా కృష్ణ జిల్లా మూడుమాల్ గ్రామంలో ని యోగెంద్రా స్వామి అలయంలో దళితుడైన ఒబులేష్ పెండ్లి చెయకుండా కులవివక్ష పాటించిన సంఘటన పై గురువారం నాడు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ గ్రామంలో విచారణ చేపట్టినది. గ్రామ విచారణకు ముందు గ్రామంలో ని అంబేద్కర్, మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఒబులెష్,మారెప్ప,నాగపప్ప,గంగమ్మ లు తమ పట్ల కుల వివక్ష పాటించి దెవాలయంలో పెండ్లి ని నిరాకరించి అవమాన పర్చారని అవెదన వ్యక్తం చేసారు. మూడుమాల్ న్యాయ పొరాట కమిటి నేతలు డిబిఎఫ్ శంకర్,పులి కల్పన మద్దులెటి,కృష్ణ, ప్రధ్విరాజ్,నరెష్, లు కుల వివక్ష పాటించి అవమానించిన పూజారి ప్రభుత్వ ఉద్యోగి చక్రపాణి అరెస్టు చెసి జైలు కు పంపాలని,ప్రభుత్వ ఉద్యోగం నుండి తొలగించాలని, భూసంస్కరణల చట్టానికి విరుదగదంగా వున్న భూములను స్వాధీనం చెసుకొని పెదలకు పంచాలని డిమాండ్ చెశారు. జిల్లాలో రెండు గ్లాసుల పద్దతి కొనసాగుతుందని,దళితులకు దేవాలయాల ప్రవేశం లేదని వివరించారు.

ఇందుకు స్పందించి చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరికి దేవాలయ ప్రవేశం వుందన్నారు.జిల్లాలోని అన్ని దేవాలయాల వద్ద దళితులకు ప్రవేశం వుందని బోర్డు లు ఏర్పాటు చేయాలని జల్లా కలెక్టర్, ఎస్పీ లను మూడుమాల్ సభ ద్వారా అదెశిస్తున్నాని చెప్పారు.78 ఏళ్ళ స్వాతంత్ర్య దేశంలో దళితులను కులం పేరుతో అవమానించడం తగదన్నారు.ఒబులేష్ పెండ్లిని అడ్డుకున్న పూజారి చక్రపాణి తక్షణమే ఉద్యోగం నుండి తోలగించాలని అదెశించారు.

ఒకేసారి రెండు ఉద్యోగాలు చెస్తున్న చక్రపాణి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు తో పాటు చిటింగ్ కేసును నమోదు చేయాలని,రెవెన్యూ రికవరి చట్టం ప్రకారం 2007 నుండి తీసుకున్న జీతాన్ని రికవరీ చేయాలని అదెశించారు. భూసంస్కరణల చట్టానికి విరుద్దంగా వందల ఎకరాలు భూమి వున్నట్లు పిర్యాదు లు అందుతున్నందున భూముల పై విచార జరిపించాలని జిల్లా అధికారులను ఆదేశించారు.









## తొలి దశ తెలంగాణ ఉద్యమంలో
# సింగిరెడ్డి మాధవరెడ్డి సేవలు మరువలేనివి

- మాధవరెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న సునీత మహేందర్ రెడ్డి, బండి రమేష్‌లు
- మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్చార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 19, (నవభూమి ప్రతినిధి) :** స్వాతంత్ర సమరంలోను తొలి దశ తెలంగాణ ఉద్యమంలోనూ సింగిరెడ్డి మాధవరెడ్డి సేవలు మరువలేనివని మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ లు అన్నారు. మాధవరెడ్డి



15వ వర్ధంతి సందర్భంగా మేడ్చల్ మండలం లోని గౌడవెల్లి గ్రామంలో మాధవ రెడ్డి చౌరస్తా వద్ద గురువారం ఆయన తనయుడు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి వారు పాల్గొని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మాధవరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలోనూ తెలంగాణ ఉద్యమంలోనూ ప్రాణాలు లెక్క చేయక గొప్ప పోరాటం చేసిన వ్యక్తిగా మాధవరెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి ఇన్చార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి, టి పి టి సి అధ్యక్షులు సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బ్లాక్ అధ్యక్షులు, మహిళ అధ్యక్షురాలు, సీనియర్ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

# సౌతంత్ర్య సమరయోధులు, తెలంగాణ ఉద్యమ కారులు సింగిరెడ్డి మాధవ రెడ్డికి ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 19 :(నవభూమి ప్రతినిధి)** స్వాతంత్ర్య సమరయోధులు తెలంగాణ ఉద్యమకారుడు శ్రీ సింగిరెడ్డి మాధవ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారితో పాటు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.....

# భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలి: ఎమెల్సీ శంభీపూర్ రాజ్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 19:(నవభూమి ప్రతినిధి)** వినకాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు దుండిగల్ మునిసిపాలిటీ పరిధి మహేశ్వరంలో గ్రామ సభ్యులు వారు ఏర్పాటు గణనాధుని శోభాయాత్రలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమెల్సీ, శంభీపూర్ రాజు ఈ సందర్భంగా వినాయకుడుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ మంచి జరగాలని ఆ విఘ్నేషుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు..





# పాసింగ్ అవుట్ పరేడ్ 7:30 గంటలకు ప్రారంభం

**హైదరాబాద్, సెప్టెంబర్ 19, నవ భూమి ప్రతినిధి-** సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ, హైదరాబాద్
20.09.2024న 76 ఆర్ ఆర్ (2023 బ్యాచ్) ఐపీఎస్ ప్రొబేషనర్ల పాసింగ్ అవుట్ పరేడ్, 76 ఆర్ ఆర్ (2023 బ్యాచ్) ఐపీఎస్ ప్రొబేషనర్ల పాసింగ్ అవుట్ పరేడ్ 07:30 గంటలకు నేషనల్ పోలీస్ అకాడమీ వద్ద జరుగును. పబ్లిసిటీ సెల్, తెలంగాణ రాష్ట్ర సచివాలయం, హైదరాబాద్ నందు 06:00 గంటలకు రెండు బస్సులు సిద్ధంగా ఉంచబడతాయి. బస్సులు వెంటనే 0630 గంటలకు అకాడమీకి బయలుదేరుతాయి.

**అకాడమీ నుండి అనుసంధాన అధికారులు:**

1. శ్రీ హరి బాబు, హెడ్ కానిస్టేబుల్ (మొబ్: 89194 93843, 73763 89080)
2. శ్రీ రాకేష్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ (మొబ్: 85002 85961)

సెంట్రల్ ఐపీఎస్ మెస్ దగ్గర 1000 గంటల మధ్య అల్పాహారం ఏర్పాటు చేయబడతాయి. పాసింగ్ అవుట్ పరేడ్ 0730 గంటలకు వెంటనే ప్రారంభమవుతుంది. మీడియా సిబ్బందికి దయచేసి వారి సంబంధిత మీడియా హౌస్ యొక్క %×ణ% కార్డులను తమ వద్ద వుంచుకోగలరు.

# కొలను కాంతమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెస్ నాయకులు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 19: (నవభూమిప్రగతిధి)** ప్రగతినగర్ కేజీఆర్ కన్వెన్షన్ హాల్ లో సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి మాతృ మూర్తి స్వర్గీయ కీ.శే. కొలన్ కాంతమ్మ దశ దిన కర్మ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు ,యువ నాయకులు,మహిళా నాయకులు,ఈ సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని శ్రద్ధాంజలి ఘటించారు.,గతి నగర్ కేజీఆర్ కన్వెన్షన్ హాల్ లో సీనియర్ నాయకులు కొలను గోపాల్ రెడ్డి గారి మాతృ మూర్తి స్వర్గీయ కీ.శే. కోలన్ కాంతమ్మ దశ దిన కర్మ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డిభూపతిరెడ్డి,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు ,యువ నాయకులు,మహిళానాయకులు,ఈ సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని శ్రద్ధాంజలి ఘటించారు.

# వినాయక నిమజ్జనానికి హాజరు కావాలని కూకట్‌పల్లి సీఐకి ఆహ్వానం



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 19, (నవభూమి ప్రతినిధి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లో గల మహంకాళి నగర్ వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద శుక్రవారం జరిగే నిమజ్జన కార్యక్రమానికి హాజరు కావాలని కూకట్ సిఐ ముత్తును ఉత్సవ కమిటీ సభ్యులు కలిసి ఆహ్వానించారు. అనంతరం సీఐ ని శాలువాతో సత్కరించారు. కలిసిన వారిలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు లద్దే నాగరాజు, కమిటీ సభ్యులు ఎర్రవల్లి ప్రభాకర్ రావు, అంబాల మహేష్ గౌడ్, లద్దే రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ హి సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

## డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**కుత్బుల్లాపూర్,, సెప్టెంబర్ 19(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ పరిధిలో నిజాంపేట్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో స్వచ్ఛత హి సేవ – 2024 కార్యక్రమములో ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు రోడ్లపైఎక్కడ చెత్త వేయకుండా, అదేవిధంగా ప్లాస్టిక్ కవర్ల వాడకం నిషేదించే దిశగా అవగాహనా కలిపించడం, తడి పొడి చెత్త విభజన, ఎప్పటికప్పుడు పరిసర ప్రాంతాల పరిశుభ్రత, వంటి ప్రధాన అంశాలనువారికీ సూచించారు. అలాగే మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులతో కలిసి స్వచ్ఛ ప్లేడ్జ్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రఘునాథ్, ఎన్విరానమెంటల్ ఇంజనీర్ సుకృత రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ విజయ భాస్కర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రార్థబ్ సింగ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.











# అంగన్వాడీ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాలు

**జూలూరుపాడు, సెప్టెంబర్ 19 (నవభూమి)** మండల పరిధిలోని కాకర్ల అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ ను పురస్కరించుకొని గురు వారం సామాహిక సీమంతాలు, అక్షర అభ్యాసాలు, అన్న ప్రాసన కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి సి డి పి ఓ సలోమి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ నెలను పోషణ అభియాన్ పేరుతో ప్రత్యేక కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో సఖి కోఆర్డినేటర్ రూప, సూపర్ వైజర్ లు లక్ష్మి, శకుంతల,అంగన్వాడీ ఉపాధ్యాయినులు, ఆయాలు,తల్లులు పాల్గొన్నారు.